శృంగార వల్లభ స్వామి ఆలయానికి ఒక్కరోజు రూ 2,84,970 ఆదాయం

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం మండలం తిరుపతిలోని శృంగార వల్లభ స్వామి ఆలయాన్ని శనివారం అధిక సంఖ్యలో యాత్రికులు దర్శించుకున్నారని ఆలయ ఇఒ పులి నారాయణమూర్తి తెలిపారు. శనివారం ఒకరోజు వివిధ టిక్కెట్ల ద్వారా రూ 1,88,620, అన్నదానం విరాళాల ద్వారా రూ 86,350 ఆదాయం సమకూ రిందన్నారు. యాత్రికులకు ఉదయం పులిహోర ప్రసాదం, మధ్యాహ్నం మహా అన్నదానం నిర్వహించామన్నారు. యాత్రికులకు అసౌకర్యం కలుగకుండా అర్చకులు, ప్రజా ప్రతినిధులు కుంచే బుచ్చిరాజు, కర్రి జగదీష్, ఆలయ సిబ్బంది కృష్ణ, మోహన్‌రావు, సత్యనారాయణ, అంజనీ కుమార్ స్వచ్ఛంద సేవకులు, గ్రామస్తులు సేవలందించారన్నారు.

అఖిలభారత మహాసభ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సిఐటియు నాయకులు

18 నుంచి బెంగళూరులో
సిఐటియు అఖిలభారత మహాసభ

ప్రజాశక్తి - కాకినాడ

సిఐటియు 17వ అఖిలభారత మహాసభలు బెంగళూరులో ఐదు రోజులు పాటు జరుగనున్నట్లు సిఐటియు జాతీయ ఉపాధ్యక్షురాలు జి.బేబిరాణి తెలిపారు. కచేరిపేటలో సిఐటియు జిల్లా కార్యాలయం వద్ద అఖిలభారత మహాసభల పోస్టర్లను సిఐటియు నేతలు ఆవిష్కరించారు. ఈనెల 18 - 22 తేదీలలో జరిగే సిఐటియు అఖిలభారత మహాసభలకు దేశంలోని అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల నుంచి వందలాది మంది ప్రతినిధులు పాల్గొంటారని వివరించారు. 22వ తేదీన జరిగే భారీ బహిరంగ సభలో సిఐటియు భవిష్యత్ కార్యాచరణను ప్రకటిస్తామని తెలిపారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశ సంపదను కార్పొరేట్లకు కట్టబెట్టేందుకు పరుగులు తీస్తున్నదని, కార్మిక వర్గం దివాళా తీసిందని, ప్రభుత్వ రంగం బలహీన పడిందని ఆరోపించారు. రైల్వే లాంటి బలమైన ప్రభుత్వ రంగ సంస్థలను అదానీ, అంబానీలకు తాకట్టు పెట్టేందుకు మోడీ ప్రభుత్వం ఉవ్విళ్లూరుతోందని విమర్శించారు. ప్రజల మధ్య మత చిచ్చును పెడుతున్నదని ధ్వజమెత్తారు. రానున్న కాలంలో దేశంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు ఏర్పడతాయని, ఆకలి సూచి గరిష్టానికి చేరిందని బేబిరాణి అన్నారు. సిఐటియు కార్మికవర్గపు గొంతుకగా, పోరాడే శక్తులకు అండగా నిలబడి దేశంలో త్యాగాల వారసత్వాన్ని పుణికి పుచ్చుకున్నదని వివరించారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దువ్వ శేషబాబ్జి, చెక్కల రాజ్ కుమార్, ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల సంఘం కార్యనిర్వాహక అధ్యక్షులు కెపి.నాయుడు, యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు రత్నరాజు పాల్గొన్నారు.

మోటార్ కార్మికులతో కలిసి ధర్నా చేస్తున్న సిఐటియు నాయకులు

పెంచిన రోడ్డు ట్యాక్స్ రద్దు చేయండి

- ఆర్‌టిఒ కార్యాలయం వద్ద సిఐటియు ధర్నా

ప్రజాశక్తి - పెద్దాపురం

రాష్ట్ర ప్రభుత్వం పెంచిన రోడ్డు టాక్స్ తక్షణమే రద్దు చేయాలని కోరుతూ ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ (సీఐటీయూ)ఆధ్వర్యంలో స్థానిక ఆర్‌టిఓ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం సిఐటియు మండల కార్యదర్శి డి క్రాంతి కుమార్ మాట్లాడుతూ లారీ, ఆటో, బస్సు తదితర వాహ నాలు నడు పుతూ వాహనాలు యజమానులు,కార్మికులు లక్షలాదిమంది కార్మికులు ఉపాధి పొందుతున్నారన్నారు. ఇప్పటికే పెట్రోల్, డీజిల్, గ్యాస్, ఇన్సూరెన్స్ ప్రీమియం, గ్రీన్ టాక్స్, అనేక రకాల ఫీజులు, పెనాల్టీలు పెరగడంతో వాహనాలు తిప్పలేక ఫైనాన్స్ డబ్బులు కట్టలేక అవస్థలు పడుతున్నారన్నారు. ఈ తరుణంలో ఆదుకోవలసిన ప్రభుత్వం రోడ్డు టాక్స్ పెంచుతూ ఉత్తర్వులు జారీ చేయటం అన్యాయమన్నారు. పెంచిన టాక్స్ వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షులు గడిగట్ల సత్తి బాబు, మీసాల శ్రీను,గంటా శ్రీను, దాడి నాగేశ్వరరావు, రామోజీ శ్రీనివాస్, ఆదిరెడ్డి మల్లికార్జునరావు, కోమటి శేషగిరి, తోట ప్రసాద్, ముమ్మన లక్ష్మీనారాయణ, నీలపాల సూరిబాబు, తాడిశెట్టి గంగ పాల్గొన్నారు.

ఉప్పాడ బస్టాండ్ సెంటర్ వద్ద ప్ల కార్డులు ప్రదర్శిస్తున్న నాయకులు

మద్యంలేని సంక్రాంతిని స్వాగతించాలి

ప్రజాశక్తి - పిఠాపురం

మద్యం, జూదాలు లేని సంక్రాంతిని జరుపుకోవాలంటూ మద్యపానం వ్యతిరేక ప్రచార కమిటీ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో స్థానిక బంగారమ్మ రావి చెట్టు సెంటర్ వద్ద ప్లకార్డులు ప్రదర్శించారు. మద్య పాన వ్యతిరేక ప్రచార కమిటీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎస్.సూర్య నారాయణ, సిపిఎం శాఖ కార్యదర్శి కరణం విశ్వనాథంలు ఈ సంక్రాంతిని ప్రజలందరూ ఆనందంగా చేసుకో వాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సహృదయ మిత్ర మండలి నాయకులు సిహెచ్ సతీష్, కర్రి శివ, రిక్షా కార్మిక సంఘం అధ్యక్షులు పెదపాటి సత్యనారాయణ, గంగరాజు, రిక్షా కార్మికులు పాల్గొన్నారు.

బరి తెగించారు

సామర్లకోట మండలం బరిలో తలపడుతున్న కోడి పుంజులు

పిఠాపురం వైయస్సార్ గార్డెన్స్‌లో జనసందోహం మధ్య ప్రారంభిస్తున్న కోడి పందేలు

కాలు దువ్విన 'కోళ్లు' : యథేచ్ఛగా పందేలు

వందల్లో వెలసిన బరులు : గుండాట జోరు

చేతులు మారుతున్న రూ.కోట్లు

ప్రేక్షక పాత్రలో పోలీసులు

ప్రజాశక్తి - యంతాంగం

సంప్రదాయం ముసుగులో, అధికార పార్టీ నేతల అండదండలతో జూదరులు ఈ ఏడాది కూడా పై చేయి సాధించారు. పోలీసుల హెచ్చరికలను ఏ మాత్రం ఖాతరు చేయకుండా పంతం నెగ్గించుకున్నారు. చూసీ చూడనట్లు వదిలేయాలని పోలీసులకు అనధికారిక ఆదేశాలు అందినట్లు సమాచారం. భోగి సందర్భంగా శనివారం నుంచి పందెం కోళ్లు కాళ్లు దువ్వడం మొదలు పెట్టాయి. అధికార పార్టీ నేతల సిఫార్సులతో విచ్చలవిడిగా ఎక్కడికక్కడ వందల్లో బరులు వెలిశాయి. వీటిల్లో వేలాది కోళ్లు కత్తులు దూశాయి. శిబిరాల వద్దే గుండాట బృందాలు కూడా తమ జోరును పెంచాయి. తొలి రోజు రూ. కోట్లలో సొమ్ములు చేతులు మారినట్లు సమాచారం.

కాకినాడ ప్రతినిధి కాకినాడ జిల్లా తాళ్లరేవు మండలం జార్జిపేటలో రాష్ట్రస్థాయిలో పెద్ద బరిని ఏర్పాటు చేశారు. కోనసీమ జిల్లాలో ఈసారి కోడిపందాల జోరు కాస్త తక్కువగా ఉండటంతో రెండు జిల్లాలకు సరిహద్దుగా ఉన్న ఈ ప్రాంతంలో ఏర్పాటు చేసిన బరి ద్వారా పండగ మూడు రోజులపాటు రూ.కోట్లలో సొమ్ము చేతులు మారే అవకాశం ఉంది. ఇదే మండలంలో జి. వేమవరం, పటవల, చిన్న వలసల, సుంకరపాలెం తదితర గ్రామాల్లో కూడా పందేలు జరుగుతున్నాయి. కాకినాడ రూరల్ వలసపాకలలో పెద్ద బరి ఏర్పాటైంది. ఇక్కడ ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల నుంచి పలువురు ప్రముఖులు పాల్గొంటున్నారు. మూడు రోజుల పాటు ఈ ప్రాంతంలో కూడా రూ. కోట్లలో సొమ్ములు చేతులు మారనుంది. ఇదే మండలంలో తిమ్మాపురం, సర్పవరం, పండూరు, సూర్యారావుపేట, వాకలపూడి, కరప మండలం పెనుగుదురు, గురజనాపల్లి, కొంగోడు, విజయరాయుడు పాలెం, యండమూరు, వాకాడ, వేములవాడ, పిఠాపురం మండలంలోని పిఠాపురం టౌన్, చిత్రాడ, ఎఫ్.కే పాలెం, పి.దొంతమూరు, విరవ, బి. కొత్తూరు ఇలా 15 చోట్ల పందేలు జరుగుతున్నాయి.గొల్లప్రోలు మండలం చేబ్రోలు, దుర్గాడ, వన్నెపూడి, గండేపల్లి మండలం లోని రాజాపురం, మురారి, మల్లేపల్లి నీలాద్రిరావు పేట, జగ్గంపేట, గోకవరం, కిర్లంపూడి, రౌతులపూడి, తుని ఇలా అన్ని ప్రాంతాల్లోనూ సుమారు 200 బరులు ఏర్పాటయ్యాయి. జిల్లాలో 20 కీలక ప్రాంతాల్లో సాగుతోన్న బరుల్లో గుండాట జోరుగా జరుగుతుంది.

అధికార పార్టీ నేతల ఆధ్వర్యంలో....

కోడి పందేలు, గుండాట కార్యక్రమాలను అధికార వైసీపీ నేతలే నిర్వాహకులుగా వ్యవహరిస్తున్నారు. వీటి నిర్వహణకు రూ. లక్షల్లో సొమ్ములు వసూలు చేస్తూ ఇటు పోలీసులు, అటు నియోజకవర్గాల ప్రజా ప్రతినిధులకు ముడుపులు అప్పగి స్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. కీలక బరుల వద్దకు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన బడా బాబులు కార్లలో వచ్చి పాల్గొంటున్నారు. వారందరికీ అధికార పార్టీ నేతలే సకల సౌకర్యాలు కల్పిస్తున్నారు.

చేతులు మారుతున్న కోట్లు

జిల్లాలో కోడి పందేలు, పేకాట, గుండాట ఇతర జూద క్రీడల నేపథ్యంలో ప్రతి సంవత్సరం పండగ మూడు రోజులూ కాకినాడ జిల్లాలో రూ.150 నుంచి 200 కోట్లు చేతులు మారతాయని ఒక అంచనా. ఈ సారి కూడా ఇదే పునరావృతం కానుంది. ఇప్పటికే శనివారం నుంచి పందేలు ప్రారంభం కాగా రాత్రుళ్లు కూడా ఇవి కొనసాగుతున్నాయి. తొలిరోజు 40 నుంచి 60 కోట్ల లావాదేవీలు జరిగే అవకాశం ఉంది.

అనధికార ఆదేశాలతో... చేతులు ముడుచుకున్న పోలీసులు

కోడి పందేల నియంత్రణకు ఆంక్షలు కఠినంగా ఉంటాయని వారం రోజులుగా పెద్ద ఎత్తున పోలీసులు విస్తతంగా ప్రచారం చేశారు. పలు చోట్ల బరుల్ని ధ్వంసం చేశారు. చిన్న బరులపై తమ ప్రతాపాన్ని చూపగలిగారు. పందేలు ఆడే వారిపై కేసులు ఉంటాయని హెచ్చరించారు. కోడికి కత్తులు కట్టే పలువురిని బైండోవర్ చేశారు. కాకినాడ జిల్లాలో 850 మందిని బైండోవర్ చేసి వారి నుంచి 1,346 కోడి కత్తులు స్వాధీనం చేసుకుని 51 కేసులు నమోదు చేశారు. 263 మందిని అరెస్ట్ చేసి వారి నుంచి సుమారు రూ.10 లక్షలను స్వాధీనం చేసుకున్నామని ఎస్‌పి ఎం.రవీంద్రనాథ్ బాబు ప్రకటిం చారు. అయితే ఇంత జరిగినా ముందు రోజు నుంచే పలు చోట్ల బరులు సిద్ధం కాగా భోగి పండగ నుంచి జోరుగా పందేలు మొదలయ్యాయి. ప్రజా ప్రతినిధుల నుంచి వచ్చిన అనధికార అదేశాలతో పోలీసులు తప్పనిసరి పరిస్థితుల్లో చేతులు ముడుచుకుని చూస్తుండాల్సి వస్తోంది. పందేల నిర్వాహకులు స్టేషన్ మామూళ్లు అంటూ పోలీసులకు భారీ స్థాయిలోనే ముడుపులు సమర్పిస్తున్నారని సమాచారం. **పిఠాపురం** పట్టణంలోని స్థానిక వైఎస్ఆర్ గార్డెన్స్, మండలం లోని చిత్రాడ, ఎఫ్‌కె పాలెం, కందరాడ, జల్లూరు, విరవాడ, విరవ, మల్లం, జమున పల్లి,బి ప్రత్తిపాడు, భోగాపురం, నరసింగపురం, రాపర్తి, పి.దొంతమూరు గ్రామా లలో సైతం ఫెన్సింగ్‌లు ఏర్పాటు చేసి మరి కోడిపందేలు, గుండాట ఆడుతు న్నారు. పిల్లలు, పెద్దలు అనే తేడా లేకుండా పండగ రోజు ఆయా పందాలు నిర్వహించే శిబిరాల వద్దే గడిపారు. పందేల పేరుతో లక్షల రూపాయలు చేతులు మారాయి.

సిద్ధం చేస్తున్న కోడి కత్తులు

మొదటి రోజు రూ. 1.32 కోట్లు

- జార్జి పేటలో జోరుగా కోడి పందేలు

ప్రజాశక్తి - తాళ్లరేవు

మండలంలోని జార్జి పేటలో వేసిన ప్రధాన బరిలో మొదటి రోజు రూ. కోటి 32 లక్షలు అధికారకంగా చేతులు మరాయి. అనధికారకంగా బయట పందేలు లక్షల్లో కొనసాగాయి. పందేలకు వచ్చే విఐపిలకు వైట్ ట్యాగ్, ఎల్లో టాగ్, రెడ్ టాగ్‌తో పాసులు ఇచ్చారు. వైట్ ట్యాగ్ ఉన్న విఐపిలకు మాత్రమే భోజన ఏర్పాట్లు చేశారు. మిగిలిన వారికి ప్యాకెట్లు అందజేశారు. బ్లూ టాగ్ ఉన్నవారికి భోజన సౌకర్యాలు లేకపో వడంతో నిరాశ చెందారు. శనివారం రాత్రి వరకు గుండా టలకు అనుమతులు ఇవ్వకపోవడంతో జూదాలకు నిర్వాహకులు నిరాశకు గురయ్యారు. లక్షలాది రూపాయలు పెట్టుబడులు పెట్టామని లబోదిబోమన్నారు. జార్జిపేట ప్రధాన బరి కాకుండా మండలంలో మరో ఆరు చిన్న బరులు ఏర్పాటు చేయగా, చడీ చప్పుడు లేకుండా గుండాటలు ఊకూడా నిర్వహించారు. గోపులంక వద్ద గుండాటకు అనుమతులు లేక నిర్వాహకులు అయోమయంలో పడ్డారు.

ఫ్లడ్‌లైట్లలో నిర్వహిస్తున్న జార్జిపేట ప్రధాన బరి

పిఠాపురం వైయస్సార్ గార్డెన్స్‌లో గుండాట శిబిరాలు

పందెంలో ఓడి.. కోసగా మారి

సామర్లకోట మండలంపందేల శిబిరం వద్దే కోసగా మారుతున్న కోళ్లు

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

మండల పరిధిలో ప్రధానంగా వేట్లపాలెం, జీమేడపాడు, పనసపాడు గ్రామాల్లో కోడి పందాల్లో చురుకుగా పాల్గొని ఓటమి చెందిన కోడి కోస మాసంగా మారి మాంస ప్రియులకు ఆహారంగా మారింది. ఈ కోడిపై జూదరులు కోట్లాది రూపాయలు పందేలు కాసి విజిల్స్ వేస్తూ అరుపులు కేకలు వేస్తూ పందెంను ఆద్యంతం తిలకించారు. పందెంలో ఒడిపోయిన కోడిని వెంటనే కోడి పందాల శిబిరం సమీపంలో ఏర్పాటు చేసిన పొయ్యిల వద్ద వాటిని కోస మాంసంగా మార్చి కిలోల చొప్పున, కోడి చొప్పున మాంసం ప్రియులకు విక్రయించారు. ఇలా చేసినందుకు కోడికి రూ.50 నుండి రూ.100 వరకూ పొయ్యి పెట్టుకున్న వారికి దక్కింది. ఒక్కో కోడి సుమారు రూ.2,000 నుండి రూ.3,500 వరకూ ధర పలికింది. మాసం ప్రియులు కోస కోసం ఎగబడ్డారు.

సామర్లకోట మండలంలో పందేలకు వచ్చిన వారికి పార్కింగ్

భోగి మంటల్లో జిఒ1 ప్రతుల దహనం

కాకినాడలో జీవో 1 ప్రతులను భోగిమంటలో వేసి నిరసన తెలుపుతున్న పౌర హక్కుల సంఘం నాయకులు

ప్రజాశక్తి - కాకినాడ

రోడ్ల మీద ప్రదర్శనలు, సభలు సమావేశాలు నిషేధిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జిఓ నెంబర్ 1 ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ పౌరహక్కుల సంఘం ఆధ్వర్యంలో శనివారం కాకినాడ జిజిహెచ్ సమీపంలో ఉన్న జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద భోగి మంటలో జిఓ1 ప్రతులను వేసి దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎపిసిఎల్ఎ జిల్లా నాయకులు సిహెచ్ అయజ్ కుమార్ మాట్లాడుతూ జీవో నెంబర్ 1 రాజ్యాంగం ఇచ్చిన పౌర హక్కులను కాలరాయడమేనన్నారు. ప్రభుత్వ నిరంకుశ పాలనను ప్రశ్నించే విపక్షాలు, ప్రజా సంఘాల గొంతు నొక్కే ప్రయత్నమే ఈ జిఓ అన్నారు. ఈ జీఓ తక్షణమే రద్దు చేయాలని లేని పక్షంలో పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కన్వీనర్ ఎం రాజశేఖర్, జిల్లా నాయకులు దువ్వా శేషబాబ్జి, సిఐటియు నాయకులు సత్తిరాజు, వీరబాబు, ఏడుకొండలు మద్దతు తెలిపి మాట్లాడారు. కార్యక్రమంలో ఎపిసిఎల్ఎ నాయకులు కె.నాగజ్యోతి, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నారా అమ్మనమ్మ అపార్ట్మెంట్లో జీవో 1 కాపీలను దహనం చేస్తున్న ఐద్వా జిల్లా నాయకులు

సామర్లకోటలో ఐద్వాఆధ్వర్యంలో

సామర్లకోట బ్రిటిష్ కాలం నాటి జీవో నెంబర్ 1 ను రద్దు చేయాలని కోరుతూ ఐద్వా ఆధ్వర్యంలో శనివారం స్థానిక నారా అమ్మన్నమ్మ అపార్ట్మెంట్స్, గాంధీనగర్‌లో భోగిమంటలలో జీవో నెంబర్ 1 కాపీలను దహనం చేశారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి కె.వరలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రజల యొక్క హక్కులను కాలరాసేందుకే జగన్ ప్రభుత్వం జీవో నెంబర్ 1 ను ప్రవేశపెట్టిందన్నారు. ఇటువంటి జీవోలను అమలు చేసిన హిట్లర్ లాంటి వారికి పట్టిన గతే జగన్ ప్రభుత్వానికి పడుతుందన్నారు. తక్షణం వివాదా స్పద మైన జీవో నెంబర్1 రద్దు చేయాలని లేకుంటే రానున్న రోజులలో ప్రజా సంఘాల, ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. **టిడిపి ఆధ్వర్యంలో** సామర్లకోట మఠం సెంటర్లోని తెలుగుదేశం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో జీవో నెంబర్ ఒకటి కాపీలను భోగిమంటల్లో వేసి దహనం చేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పట్టణ అధ్యక్ష కార్యదర్శులు బడుగు శ్రీకాంత్, అడబాల కుమారస్వామి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి నిర్వహిస్తున్న కార్యక్రమాలకు వస్తున్న ఆదరణ తట్టుకోలేక జగన్ ప్రభుత్వం ఇటువంటి బ్రిటీష్ కాలం నాటి జీవోలను ప్రవేశపెడుతుందని అన్నారు. జగన్ ప్రభుత్వం పోయి సైకిల్ ప్రభుత్వం రావాలంటు నినాదాలు చేశారు. కార్యక్రమంలోని ఐద్వా మండల అధ్యక్షురాలు దుర్గ స్థానిక నారా అమ్మనమ్మ అపార్ట్మెంట్ మహిళలు పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ రైతు సంఘం నాయకులు కంటే బాబు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ యార్లగడ్డ రవిచంద్ర ప్రసాద్, నాయకులు నరసింహమూర్తి

సామర్లకోట మఠం సెంటర్లో జీవో కాపీలు దహనం చేస్తున్న టిడిపి నాయకులు

భోగి మంటల వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న ఎంఎల్ఎ చినరాజప్ప

ఎంఎల్ఎ చినరాజప్ప ఆధ్వర్యంలో

సామర్లకోట రూరల్

రాష్ట్రంలో సైకో పాలన పోవాలి- సైకిల్ పాలన రావాలని పెద్దాపురం ఎంఎల్ఎ, నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. పజాస్వామ్యాన్ని కాలరాస్తూ ప్రతిపక్షాల గొంతు నొక్కేందుకు తీసుకొచ్చిన జీఓ1 ప్రతులను మండలంలోని అచ్చంపేటలో ఆయన నివాసం వద్ద జరిగిన భోగి మంటల్లో వేసి దహనం చేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు తోటకూర శ్రీనువాసు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కార్టూన్‘నిజం’

అవును నోటికి ఎలాగూ మన మంత్రులూ, నాయకులూ ఉన్నారు కద్సార్...!!!

ఉత్సాహంగా సంక్రాంతి ఉత్సవాలు

ప్రజాశక్తి - యంత్రాంగం

జిల్లాలో భోగి పండుగను ప్రజలు ఎంతో సంతోషంగా ఇంటిలో పాత వస్తువులను భోగిమంటల్లో వేసి మంటలు వెలిగించి, కుటుంబ సభ్యులంతా సంతోషాలతో నత్యాలు చేశారు. మకర సంక్రాంతి పండుగ ముందు రోజు వచ్చే భోగి పండుగను పవిత్రమైన తెల్లవారుజామునే నిద్రలేచి భోగిమంటలు వేసి, చిన్నారులకు భోగి పళ్ళను పోశారు. భోగి రోజు బొమ్మలకొలువును ఏర్పాటు చేయడంతో పాటు గంగిరెడ్లకు వస్త్రాలను సమర్పించి పూజలు చేశారు.

కాకినాడ కార్పొరేషన్ కాకినాడ నగరంలో వీధుల్లో భోగిమంటలు వెలశాయి. చిన్నారులు, యువత ఎంతో ఉత్సాహంతో భోగిపిడకలను మంటల్లో వేసి నృత్యాలు చేశారు. చిన్నారులకు భోగిపళ్ల పోసి, గంగిరెద్దులవారికి దానాలు చేసి సంక్రాంతి పండుగకు సిద్ధమయ్యారు. **సామర్లకోట రూరల్** మండల పరిధిలో మూడు రోజుల పాటు జరిగే సంక్రాంతి ఉత్సవాలు భోగి పండుగతో శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ప్రతి వీధిలోను ప్రతి దేవాలయం వద్ద ప్రతి సెంటర్లోనూ ప్రజలు వేకువ జామున భోగి మంటలు వేసి సంప్రదాయ బద్ధంగా స్నానాలు ఆచరించి భోగి పండుగను చేసుకున్నారు. పంచారామ క్షేత్రమైన శ్రీ కుమార రామ భీమేశ్వర ఆలయం వద్ద అతి పురాతన దేవాలయమైన మాండవ్య నారాయణస్వామి ఆలయంలోనూ భోగి పండుగ సందర్భంగా ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఆలయాల వద్ద, అన్ని దేవాలయాల వద్ద భోగి మంటలు ఏర్పాటు చేశారు భోగిమంటలో భోగి పిడకలను వేసి కుటుంబాలుగా చేరి భోగి పండుగ ఆచరించారు. **తాళ్లరేవులో** వీధులన్నీ భోగి మంటలతో కొలువు తీరాయి. రాత్రి నుండే ఇంటింటా తిరిగి సిద్ధం చేసుకున్న వివిధ కర్రలు పిడకలు తో యువకులు భోగిమంటలు వెలిగించారు. తెల్లవారకుండానే నలుగు పెట్టుకుని స్నానాలు చేసి కొత్త బట్టలు కట్టుకుని భోగి మంటల వద్ద చిన్న పెద్ద చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆలయాలు కిటకిటలాడాయి. భోగిమంటల వద్ద యువకులు, చిన్నారులు సందడి చేసి సెల్ఫీలు దిగారు. వివిధ ప్రాంతాలలో సంక్రాంతి ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.

. తాళ్లరేవులో భోగి మంట లో భోగి పిడకలు వేస్తున్న చిన్నారులు

సంక్రాంతి సంబరాల్లో సినీ సందడి

గండేపల్లిలో సంక్రాంతి సంబరాల్లో భాగంగా భోగి పండుగ రోజున ఉదయాన్నే భోగిమంటల కార్యక్రమంలో సినీనటులు సందడి చేశారు. మండలం ఎన్‌టి రాజాపురం గ్రామ శివారులో పామాయిల్ తోటలో ఏర్పాటుచేసిన సంక్రాంతి సంబరంలో భాగంగా ఉదయం భోగి పండుగ, సాయంత్రం వాలీబాల్ పోటీలు నిర్వహించారు. భోగిమంట వేసేందుకు వైసిపి సీనియర్ నాయకులు సొసైటీ మాజీ అధ్యక్షులు పరిమిబాబు ఆధ్వర్యంలో సినీ నటులు సమీర్, హేమ, శివబాలాజీ, జ్యోతి తదితర నటీనటులు పాల్గొని భోగిమంటను ప్రారంభించారు. వీరితో సెల్ఫీలు తీసుకుని, భోగి పండుగను ఆనందోత్సవాల్లో గడిపారు. కార్యక్రమానికి సర్పంచ్ బిక్కిన దేవి దుర్గ, పరిమిరాజు, రమేష్, వార్డు సభ్యులు పాల్గొన్నారు మురారి పి నాయకంపల్లి గ్రామాల్లో సంబరాలు నిర్వహించారు. **పెద్దాపురం** చల్లా వారి వీధిలోని రామాలయం వద్ద రామాలయ కమిటీ ఆధ్వర్యంలో చల్లా వారి కుటుంబ సభ్యుల ప్రోత్సాహంతో శనివారం నిర్వహించిన సంక్రాంతి ఆటల పోటీలను ప్రముఖ వ్యాపారవేత్త సందకు శ్రీను ప్రారంభించారు. యువకులకు స్లో సైక్లింగ్ పోటీలు, బాలికలకు లెమన్ అండ్ స్పూన్ పోటీలు,బాల, బాలికలకు కళ్లకు గంతులు కట్టుకుని కుండ కొట్టుట పోటీలు ప్రారంభించారు. తణుకు ప్రకాశం, బొట్టా కష్ణ,అనువుల సత్యనారాయణ, నీలపాల సూరిబాబు, ఒబిలి శెట్టి గణేష్, కమిటీ సభ్యులు నీలపాల శ్రీను, మరుకుర్తి రాజా,ముంగర సతీష్,అణువుల సూరిబాబు,మీగడ నూకరాజు,కంది రెల్లి దుర్గ, తణుకు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

గండేపల్లిలో భోగిమంటలు వెలిగిస్తున్న సినీ నటులు

కాకినాడలో గంగరెడ్లవారికి వస్త్రాలు సమర్పిస్తున్న ఓ కుటుంబం

సీఎం జగన్ దంపతులకు వరి ధాన్యం కంకుల గుత్తును అందచేస్తున్న దొరబాబు ఫ్యామిలీ

సిఎం జగన్ దంపతులకు దొరబాబు శుభాకాంక్షలు

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి దంపతులకు శనివారం ఎపి స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్, పెద్దాపురం నియోజకవర్గం వైసిపి ఇన్‌ఛార్జ్ దవులూరి దొరబాబు కుటుంబం నియోజకవర్గం నుండి రూపొందించిన ప్రత్యేక ధాన్యం కంకులను సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో సీఎం జగన్ పాల్గొన్న భోగి పండుగ వేడుకల్లో దొరబాబు భార్య పిల్లలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం జగన్ దంపతులకు దొరబాబు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సామర్లకోట మండలం పెదబ్రహ్మదేవంలో తయారు చేసిన నాలుగు వరి ధాన్యం కంకులను గుత్తులను సీఎంకు దొరబాబు అందచేసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. వీటిని పెద్ద పండిగలో పిచ్చుకలు, పక్షులు తినడానికి కట్టి ఉంచుతారు.

గోదా రంగనాథుల కల్యాణోత్సవం

ప్రజాశక్తి - కాజులూరు

మండలంలోని కోలంక కేశవ స్వామి ఆలయ ప్రాంగణంలో గోదా రంగనాథుల కళ్యాణాన్ని అర్చకులు ఖండవల్లి శ్రీనివాసాచార్యులు (ప్రసంతాచార్యులు) ఆధ్వర్యంలో పుట్ల రాము లావణ్య దంపతులతో నిర్వహించారు. కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వరద శేషారావు, వరద వెంకట నాగేశ్వర రావు, కారుమూరి కామాక్షి దుర్గ ప్రసాద్, కొత్త గుండ సునీత శ్రీధర్, ఒబిలిశెట్టి కాశీ అన్నపూర్ణ వీరభద్రరావు, కుసుమంచి అచ్యుత నాగమణి సూకరాజు తదితరులు పాల్గొన్నారు.

బోసును పరామర్శిస్తున్న జ్యోతుల నెహ్రూ, టిడిపి నాయకులు

పైలబోసుకు టిడిపి నాయకుల పరామర్శ

ప్రజాశక్తి -ఏలేశ్వరం

కాకినాడ పార్లమెంటరీ టిడిపి అధికార ప్రతినిధి పైలబోస్ గురువారం రాత్రి రాజమండ్రి వద్ద గుర్తుతెలియని వాహనం ఢీ కొట్టి గాయాలు పాలయ్యారు. ఈ మేరకు టిడిపి జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నెహ్రూ శనివారం బోస్ నివాసానికి చేరుకుని పరామ ర్శించి ప్రమాద వివరాలు అడిగి తెలుసు కున్నారు. బోస్ త్వరగా కోలుకుని పార్టీ కార్యక్రమాల్లో స్వర్గ పాల్గొనాలని ఆకాంక్షించారు. బోసును పరామర్శించిన వారిలో బిసి నాయకులు ఏపూరి శ్రీను, ప్రత్తిపాడు బారు అసోసియేషన్ అధ్యక్షులు బుగతా శివన్నారాయణ, ప్రముఖ వైద్యులు మాలకొండయ్య, కార్యకర్తలు ఉన్నారు.

రక్షణ గోడలు లేకుండా కూలదానికి సిద్ధంగా ఉన్న మడికి పంట కాలువపై వంతెన

శిథిలావస్థకు చేరిన వంతెన

ప్రజాశక్తి - ఆలమూరు

మండలంలోని మడికి, చిలకలపాడు రహదారి లోని మడికి పంట కాలువపై చిలకలపాడు వినాయకుని గుడి వద్ద ఉన్న వంతెన శిథాలావస్థకు చేరి కూలడానికి సిద్ధంగా ఉంది. ఈ వంతెన నిర్మించి సుమారు 50 ఏళ్ళు పైబడి కావడంతో పాటు ఉన్న రక్షణ గోడలు కూలిపోయి ప్రమాదకరంగా ఉంది. అప్పటినుంచి ఇరిగేషన్ శాఖ అధికారులు మరమ్మతులు చేపట్టలేదు. అలాగే ఈ వంతెనకు ఎటువంటి రక్షణ గోడలు లేనందున ఆదమరచి వెళితే ప్రమాదానికి గురయ్యే పరిస్థితి నెలకొంది. ఏదైనా భారీ వాహనం ప్రయాణిస్తే కూలిపోయే ప్రమాదం ఉందని స్థానికులు అంటున్నారు. సిమెంట్ బల్ల శిథిలమై ముక్కలుగా విరిగిపోయి ప్రమాదాన్ని తలఎత్తోంది. ఈ వంతెనను దాటి వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి సమయంలో ఎవరు ప్రయాణించ వద్దని స్థానికులు చెబుతున్నారు. ఒకవేళ పొరపాటున వెళ్లి జారిపడితే ప్రమాదానికి గురికాక తప్పదని ప్రజలు అంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు..

ప్రయాణికులు కూర్చునే స్థలంలో మద్యం సీసాలు

అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా కోటిపల్లి రేవు

ప్రజాశక్తి-రామచంద్రపురం

ఒకవైపు పవిత్ర పుణ్యక్షేత్రమైన సోమేశ్వరాలయం, మరోవైపు కోనసీమ వెళ్లేందుకు గోదావరిరేవు కలిగి ఉన్న కోటిపల్లి నేడు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డగా మారింది. ఇక్కడ సాయంత్రం నిత్యం మందుబాబులు మద్యం సీసాలు సేవించి అక్కడే వదిలివేయడంతో మొత్తం రేవు పరిసరాలన్నీ అపరిశుభ్రంగా మారుతున్నాయి. తాగిన మందు సీసాలు, సిగరెట్ ప్యాకెట్లు ఖాళీ కవర్లు రేవులో పడవేసి వెళ్లడంతో రేవు పరిసరాలన్నీ చెత్తతో నిండిపోయి ప్రయాణికులకు, పుణ్య స్థానాలకు వచ్చే యాత్రయతికులకు తీవ్ర అసౌకర్యాన్ని కలిగిస్తున్నాయి. రేవులో అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు
ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
తూర్పుగోదావరి, కోనసీమ జిల్లాల సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 94432
కాకినాడ, కోనసీమ జిల్లాల సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 99189

అప్రజాస్వామిక పోకడలపై పోరు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

పాలక పక్షం అప్రజాస్వామిక పోకడలపై ప్రజాస్వామ్య వాదులు పోరుబాట పడుతున్నారు. ప్రజాస్వామ్య రక్షణకు వామపక్షాలతో కలిసి గళం కలిపారు. అధికారపక్షం నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా జరుగుతున్న ఉద్యమాలు, పోరాటాల్లో భాగస్వాములవుతున్నారు. రోడ్లపై సభలు, సమావేశాలను రద్దు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జిఒ1పై విపక్షాలు విరుచుకుపడుతున్నాయి. వామపక్షాలు తీవ్రంగా విమర్శిస్తున్నాయి. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ, ప్రాథమిక హక్కులను సైతం హరిస్తున్న ఈ జిఒపై జిల్లాలో నిరసనలు వెల్లువెత్తాయి. ఇప్పటికే దఫ దఫాలుగా ప్రతి పక్షాలు, ప్రజా, కార్మిక, యువజన సంఘాలు, వామపక్షాల ఆధ్వర్యంలో వివిధ రూపాల్లో నిరసనలు జరిగాయి. అయినా ప్రభుత్వంలో స్పందన లేకపోవడంతో వీటిని జిఒ రద్దు ఉద్యమం ఊపందుకుంది. పండుగ నాడు కూడా ఈ చీకటి జిఒకు వ్యతిరేకంగా నిరసనలు జరిగాయి. ప్రజా సంఘాలు, పౌర హక్కుల సంఘాలు, వామపక్షాల ఆధ్వర్యంలో జిఒ ప్రతులను భోగిమంటల్లో వేసి నిరసన తెలిపారు. రాను రోజుల్లో ఈ ఉద్యమం మరింత ఊపందుకునే పరిస్థితులు నెలకొన్నాయి. ఈ కార్యక్రమంలో పలుచోట్ల ప్రజలు, యువత స్వచ్ఛందంగా పాల్గొని మద్దతు తెలిపారు.

మరో వైపు రాజమహేంద్రవరంలోని ఎపి పేపర్‌మిల్లు కార్మికుల ఆందోళన రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ఎంఎల్‌ఎ స్థాయి వ్యక్తి సైతం కార్మికులకు అండగా వచ్చి నిలబడిన యాజమాన్యంలో ఎలాంటి స్పందన లేకపోవడం చర్చనీయాంశమైంది. పేపరు మిల్లు యాజమాన్య ప్రతినిధితో పాటు ప్రవీణ్ చౌదరి అనే కార్మిక నేత 'పరంపర 2'పేరుతో అక్రమంగా తెరలేపారు. వీటికి వ్యతిరేకంగా కార్మికులు పోరాడుతున్నారు. యాజమాన్యంలో స్పందన కొరవడింది. యాజమాన్య మొండి వైఖరికి నిరసనగా కార్మికులు ఐక్య కార్యాచరణ రూపొందించుకున్నారు. ఎనిమిది కార్మిక సంఘాలు నాయకులు సమస్యలపై ఒక్కటిగా నిలిచారు. అందులో భాగంగా మూడు రిలే దీక్షలు నిర్వహిస్తున్నారు. భోగినాడు పరంపర నియామక ఉత్తర్వులను భోగి మంటల్లో వేసి దహనం చేశారు. వామపక్షాలతో పాటు టిడిపి, వైసిపి నాయకులు వీరికి మద్దతు తెలిపారు. ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లకతంతో అధికార యంత్రాంగం రంగంలోకి దిగింది. దీంతో యాజమాన్యంతో చర్చలు జరుగుతున్నాయి. కరోనా సమయంలోనూ కార్మికులు సమిష్టి కృషితో సంస్థను లాభాల బాట పట్టించారు. అయితే కార్మికులకు ఇవ్వాల్సిన వేతన ఒప్పందాలను సైతం అమలుకు నోచుకోకపోవడం సర్వత్రా విమర్శలకు దారి తీస్తోంది.

పండుగ వేళ పందేల జోరు

కోడి పందేలపై ఉక్కుపాదం మోపుతాం అంటూ పోలీసు అధికారులు చేసిన ప్రకటనలు నీటి మీద రాతలుగా మిగిలిపోయాయి. ఎప్పటిలాగానే ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో కోడి పందేలు, గుండాట, పేకాట వంటి జూదాలు యథేచ్ఛగా జరిగాయి. ఈ పోటీల వెనుక అధికార వైసిపితో పాటు ప్రతిపక్ష టిడిపి నేతలు సైతం కుమ్మక్కు కావడం అసలు రంగును తేటతెల్లం చేసింది. కొన్ని మండలాల్లో పోలీసు అధికారులపై ఒత్తిడి తీసుకురావడంతో పాటు మరికొన్ని చోట్ల పోలీసులకు బెదిరింపు లేదంటూ బహిరంగంగానే విమర్శలు చేయడం ఆయా నేతల తీరును దర్పణం పట్టింది. తొలి రోజే రూ.60 కోట్ల వరకూ చేతులు మారినట్టు అంచనా. తొలి దశలో పోలీసులు చాలా కఠినంగా వ్యవహరించారు. మైక్ ద్వారా ప్రచారం చేసి కోడి పందేలకు అనుమతులు లేవని, నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మరి కొన్ని చోట్ల బరులు ధ్వంసం చేశారు. ఇంకొన్ని చోట్ల పహారా నిర్వహించారు. తొలి దశలో కఠినంగా వ్యవహరించిన పోలీసు అధికారులు శనివార తెల్లవారు జామున చేతులెత్తేశారు. దీంతో ఎప్పటి లానే మూడు పందేలు ఆరు జూదాల్లా వ్యవహారం మొదటికొచ్చింది.

అన్నవరంలో విజేతలకు బహుమతి అందజేస్తున్న ప్రత్తిపాడు ఎంఎల్ఎ పర్వత పూర్ణచంద్ర ప్రసాద్

కాకినాడ రూరల్ తూరంగిలో రెండవ రోజు ఆటల పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు

ప్రజాశక్తి- అన్నవరం

సంక్రాంతి సందర్భంగా పలు గ్రామాల్లో కొంతమంది ఔత్సాహికులు నిర్వహిస్తున్న ముగ్గుల పోటీ లు మహిళల ఆలో చన శక్తి కి దోహదం పడవచ్చని స్థానిక యం.ఎల్.ఏ పర్వత పూర్ణ చంద్ర ప్రసాద్ అన్నారు. అన్నవరం చిన్న రావి చెట్టు వీధిలో చిన్న డిజిటల్ స్టూడియో ఆధ్వర్యంలో మహిళలకి నిర్వహించిన ముగ్గుల పోటీల్లో విజేతలకు ఎంఎల్ఎ పర్వత పూర్ణచంద్రప్రసాద్ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎస్.కుమార్ రాజా, మండల ఉపాధ్యక్షుడు దార వెంకటరమణ, ఉప సర్పంచ్ బొబ్బిలి వెంకన్న బాబు. ఎఎస్ఐ అజయ్ బాబు, వైసిపి నాయకులు కొల్లు బాబురావు, దడాల సతీష్ డి.సత్యనారాయణ కొండపల్లి అప్పారావు గుల్లా దాసు, సోమ గౌరీ శంకర్ పాల్గొన్నారు

రెండవ రోజు తూరంగి లో కొనసాగిన ఆటల పోటీలు

ప్రజాశక్తి - కాకినాడరూరల్

తూరంగి అల్లూరిసీతారామరాజు కోలనీలో రెండవరోజు శనివారం కూడా కొనసాగాయి. ముఖ్యంగా మైండ్ గేమ్స్, పరుగుల పందెం, మ్యూజికల్ ఛైర్స్ జరిగాయి. సాయంత్రం మహిళలకు ముగ్గుల పోటీలు జరిగాయి. ఈసందర్భంగా చింతపల్లి అప్పారావు, అభ్యుదయ వేదిక నాయకురాలు చింతపల్లి విజయ మాట్లాడుతూ 15న సాయంత్రం 4 గంటలకు సభ - బహుమతి ప్రదానోత్సవం జరుగుతుందని ఆమె తెలియజేశారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు చింతపల్లి శివకుమార్, విజయ కుమార్, శ్రీరమణి, ధర్మతేజ, చందు, బలసాడి నూకరాజు, సత్య, దాసరి లత పాల్గొన్నారు.

బైక్ అదుపుతప్పి యువకుడు మృతి

ప్రజాశక్తి- పెద్దాపురం

స్థానిక వ్యాపారపుంత వీధికి చెందిన గొర్రెల రాధాకృష్ణ(24) శనివారం సాయంత్రం మోటార్ బైక్‌పై స్థానిక జగ్గంపేట రహ దారిలోని ఎన్‌టిఆర్ కాలనీకి వెళుతుండగా ఫైర్ స్టేషన్ సమీపంలో బైకు అదుపుతప్పి కింద పడటంతో తలకు తీవ్ర గాయాలైన రాధాకృష్ణ అక్కడికక్కడే మృతి చెందాడని పోలీసులు తెలిపారు. మృత దేహాన్ని పోస్ట్మార్టం నిమిత్తం ప్రభుత్వాసు పత్రికి తరలించి ఎస్ఐ వి.సురేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నిత్యం రద్దీ

చంద్రమాంపల్లి- దివిలి సెంటర్లో ట్రాఫిక్ సమస్య

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం మండలం దివిలి-చంద్రమాంపల్లి సెంటర్‌లో ప్రతిరోజు తీవ్ర ట్రాఫిక్ సమస్యతో ప్రజలు అవస్థలు పడుతున్నా అధికారులు పట్టించుకోవటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సామర్లకోట నుంచి ప్రత్తిపాడు వెళ్లే రహదారిలో దివిలి వంతెన వద్ద ప్రతి రోజు తీవ్ర అవస్థలు పడుతున్నామని రేలంగి వెంకట్రావు, మాగాపు నాగు, దేవాడ కృష్ణ, దివిలి, చంద్రమాంపల్లి ఆటో డ్రైవర్లు తెలిపారు. పోలీస్ అధికారులు వెంటనే స్పందించి ట్రాఫిక్ సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

దివిలి- చంద్రమాంపల్లి సెంటర్ లో స్తంభించిన ట్రాఫిక్

18న మహాలక్ష్మి, పాలమ్మ అమ్మవార్ల కుంభాభిషేకం

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

జి.మేడపాడులో ఈ నెల 18న బుధవారం నుండి శ్రీ మహాలక్ష్మి, పోలమ్మ అమ్మవార్లకు మహా కుంభాభిషేకం ఘనంగా నిర్వహిస్తున్నట్లు వైసిపి మండల సీనియర్ నాయకులు, ఎఎంసి మాజీ చైర్మన్, ఆలయ కమిటీ నాయకులు మోరంపూడి రంగా తెలిపారు శనివారం అమ్మవార్ల ఆలయంలో ఆయన మాట్లాడుతూ ఈ గ్రామంలో ప్రసిద్ధిగాంచిన మహాలక్ష్మీ పాలమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ జరిగి 12 సంవత్సరాలు అయిన సందర్భంగా ఈ నెల 17న సాయంత్రం రక్షా బంధనం ప్రత్యేక పూజలు, 18 న అమ్మవార్లకు మహా కుంబాభిషేకం, అనంతరం అన్న సమారాధన నిర్వహిస్తున్నట్టు రంగా తెలిపారు. సమావేశంలో ఆలయ అర్చకులు సిహెచ్ సాయి సుధీర్ శర్మ, ఆలయ కమిటీ సభ్యులు పార్శిల సత్య నారాయణ, గుమ్మడి దేవుడుబాబు, చంద్రు విశ్వనాథం, జి.శివ పాల్గొన్నారు.

దస్తావేజులు పోయినవి

నా క్లయింటు శ్రీఖాకొల్లు సీతా శారద, W/o. నాగదుర్గా వెంకట సూర్య మాణిక్యం గారు ఇచ్చిన సంజాయిషీ మేరకు,

నా క్లయింటు రాజమండ్రి మునిసిపల్ కార్పొరేషన్, మోరంపూడి రోడ్డు, హనుమాన్ నగర్‌లో ఉన్నటువంటి R.S. No. 375/2B, Subdivision కాబడి R.S. No. 375/2B14 దాఖలా లేఅవుట్ నందు Plot No. 9, 10 దాఖలా 605 చ॥గ॥ స్థలమునకు పూర్తి హక్కుదారులై ఉన్నారు. సదరు స్థలమునకు సంబంధించిన లింక్ దస్తావేజులు అనగా క్రయ దస్తావేజు తేదీ 28-3-2013, ద.నెం. 2379/2013, పారీఖత్తు దస్తావేజు తేదీ 18-7-2001, ద.నెం. 3922/2001లు తేదీ 11-1-2023 మోరంపూడి నుండి లాలాచెర్వు స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియాకు వెళ్ళుచుండగా మార్గమధ్యంలో సదరు దస్తావేజులు గల Hand bag పడిపోయినది. సదరు Hand bag దొరికినవారు ఈక్రింది తెలిపిన వార్కి స్వయంగా గాని, ఫోన్ చేసి గాని తెలుపగలరు.

M.SIVA PRASAD
Advocate
Cell: 9441122233
9848266405

In The Court Of The Vth Additional Junior Civil Judge : Kakinada
O.S.No. 438/2022

Between:
Kovvuri Subbareddy ***...Plaintiff***
AND
K.K.Venkateswara Sarma and another ***...Defendants***

TO:
D-1: Kothalanka Kumar Venkateswara Sarma, S/o. Surya Bhaskararao, Business, D.No. 36-9-20, Kothavari Street, Temple Street, Kakinada.
D-2: Kontheti Viswanatham, S/o. Venkata Subbarao, Business, Settibalija peta, Suryanagar, Turangi, Opp. Sathemmathalli Thadi, Kakinada Rural.

పై నెంబరు దావాలో 1వ మరియు 2వ ప్రతివాదులు అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది.27-01-2023 సం॥రం తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥ 10:30 ని॥లకు స్వయంగా గాని మీ వకీలు ద్వారా గాని హాజరయ్యి మీయొక్క ఆక్షేపణలు తెలుపుకోవలెను.** లేని ఎడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
మేడపాటి ధర్మారెడ్డి,
ఎ.యు.వి.స్వామి, అడ్వకేట్స్,
కాకినాడ. సెల్: 99513 11812

రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు మృతి

ప్రజాశక్తి - యంత్రాంగం

వేర్వేరు చోట్ల శనివారం జరిగిన రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు వ్యక్తులు మరణించారు. ఈ ఘటనలకు సంబంధించిన వివరాలు ఇవి..

ఆలమూరు జొన్నాడ, మండపేట ఆర్ అండ్ బి రహదారిపై మండలంలోని కొత్తూరు సెంటర్ వద్ద శనివారం వేకువజాము ఐదున్నర గంటలకు స్థానిక కనకదుర్గమ్మ ఆలయం వద్ద ఆర్‌టిసి బస్సు ఆటోను ఢీకొంది. ఈ సంఘటనలో ఒకరు మతి చెందగా, మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. ఎస్ఐ ఎస్.శివప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం.. ఆత్రేయపురం మండలం ర్యాలీ నుంచి అదే గ్రామానికి చెందిన బందావన్ సతీష్, మేర్ల చంద్రలు కూరగాయలను ఆటోలో వేసుకుని మండపేట రైతు బజారుకు తీసుకువెళ్లారు. తిరిగి స్వగ్రామం వస్తుండగా కొత్తూరు సెంటర్ సమీపంలో దుర్గమ్మ గుడి వద్ద ఆటోను, బస్సు ఢీకొంది. ఈ ఘటనలో బందావన్ సతీష్ అక్కడికక్కడే మరణించాడు. మేర్ల చంద్రకు తీవ్ర గాయాలు కావడంతో అతనిని అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలించారు. మతుని కుటుంబ సభ్యులు ఇచ్చిన సమాచారంతో హుటాహుటిన ఘటనా స్థలానికి పోలీస్ సిబ్బంది చేరుకుని పరిస్థితిని పరిశీలించి చర్యలు చేపట్టారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

గోపాలపురం: గుర్తుతెలియని వాహనం ఢీకొని ఒక వ్యక్తి అక్కడి కక్కడే మృతి చెందిన సంఘటన మండలంలోని జగన్నాథపురం శివారులో శనివారం రాత్రి జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని జగన్నాథపురం గ్రామంలో కోళ్ల ఫామ్ లో పనిచేస్తున్న వ్యక్తి శనివారం రాత్రి రోడ్డుపై నడుచుకుంటూ వెళు తున్నాడు. గుర్తు తెలియని వాహనం ఢీకొన్నట్లు తెలిపారు.ఈ రోడ్డు ప్రమాదంలో మానేపల్లి రామారావు అక్కడి కక్కడే మృతి చెందాడు.మతునిది స్వగ్రామం కుమారదేవం గ్రామం కొవ్వూరు మండలానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు. స్థానికుల సమాచారం మేరకు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించిన అనంతరం మృతుని కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చినట్లు తెలిపారు. కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కె.రామకృష్ణ తెలిపారు. శవ పంచనామా నిమిత్తం కొవ్వూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. మృతునికి భార్య కుమార్తె, కుమారుడుఉన్నారు.

కొత్తూరు సెంటర్ వద్ద ఆటోను ఢీకొన్న బస్సు

జగన్నాథపురంశివారులో జరిగిన ప్రమాదఘటన

In The Court Of The IInd Additional Senior Civil Judge : Kakinada
I.A.No. 560/2022
in O.S.No. 22/2022

Between:
Nakka Srirama Murthy ***...Petitioner***
AND
Nakka Danayya and others ***...Respondents***

R-8: Karnasula Veera Govinda Raju, S/o. Muneswara Rao, D.No. 2-9/1, Gurajanapalli Village, Karapa Mandal, E.G.Dist.
R-9: Chinnari Chakram, S/o. Bulliyya, D.No. 4-59, Gurajanapalli Village, Karapa Mandal, E.G.Dist.

పై నెంబరు పిటీషనులో పిటీషనరు మిమ్ములను రెస్పాండెంట్సు 8 మరియు 9గా ప్రోపర్ మరియు నెససరి పార్టీలుగా చేర్చుమని దాఖలు చేసిన పిటీషనులో కోర్టు వారి ఆర్డరు ప్రకారం ఎన్నిసార్లు మీకు నోటీసులు పంపించిననూ ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున మీ అభ్యంతరములకు మరియు మీ హాజరు నిమిత్తం **ది.25-01-2023వ తేదీన ఉదయం గం॥ 10:30 ని॥లకు** స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై ఏమైనా **అభ్యంతరములు ఉన్నచో తెలియపరుచుకోవలెను.** లేని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
ఏలూరు సుబ్రహ్మణ్యం,
వి.ఎస్.ఎం.రాజు, అడ్వకేట్స్,
కాకినాడ. సెల్: 98483 33111

In The Court Of The Hon'bel Junior Civil Judge : Anaparthy
O.S.No. 238/2021

Between:
Kaki Surya Prakasarao ***...Plaintiff***
AND
Anasuri Srinu and another ***...Defendants***

TO:
D-1: Anasuri Srinu, S/o. Annavaram, age 34 Years, Business, D.No.7-153-2, Upparapeta, Rangapuram, Biccavolu Mandal, E.G.Dist.
D-2: Anasuri Bujji, W/o. Srinu, age 30 Years, Business, D.No.7-153-2, Upparapeta, Rangapuram, Biccavolu Mandal, E.G.Dist.

పై నెంబరు దావాలో 1వ మరియు 2వ ప్రతివాదులు అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపిననూ మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది.14-02-2023 సం॥రం తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥ 10:30 ని॥లకు స్వయంగా గాని మీ వకీలు ద్వారా గాని హాజరయ్యి మీయొక్క ఆక్షేపణలు తెలుపుకోవలెను.** లేని ఎడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
మేడపాటి ధర్మారెడ్డి,
ఎ.యు.వి.స్వామి, అడ్వకేట్స్,
కాకినాడ. సెల్: 99513 11812

మార్కెట్‌లోకి కియా కెఎ4 కారు

ప్రజాశక్తి -అమలాపురం

దేశంలో కారు తయారీదార్లలో ఒకటైన కియా ఇండియా సుస్థిరమైన ప్రయాణం కోసం బ్రాండ్ కియా కెఎ4, లగ్జరీ ఆర్‌విని కూడా మార్కెట్ లో విడుదల చేసిందనీ మేనేజింగ్ డైరక్టర్, సిఇఒ కియా ఇండియా మాలిక్ అన్నారు. ఆయన శనివారం మాట్లాడుతూ ఇది ఆధునిక డిజైన్, ప్రపంచ స్థాయికి చెందిన భద్రత, నవ్యత ఆధునిక డ్రైవ్ డైనమిక్స్ సామర్థ్యాలను అందిస్తోందన్నారు. సరికొత్తఎలక్ట్రిక్ ఎస్‌యువి కాన్సెప్ట్ - ద కియా కాన్సెప్ట్ ఇవి9ను కూడా ఆటో ఎక్స్ పో 16వ ఎడిషన్ లో విడుదల చేసిందన్నారు.

పేకాట శిబిరంపై దాడి

ప్రజాశక్తి-కాట్రేనికోన

పల్లంకురులో ఓ ఇంటిలో పేకాడుతున్నట్లు సమాచారం రావడంతో పోలీసులు దాడి చేశారు. ఈ దాడిలో పేకాడుతున్న 10 మందిని పట్టుకున్నారు. వారి నుంచి 9 సెల్ ఫోన్లు, మూడు బైకులు, రూ.51,410 నగదును స్వాధీనం చేసుకున్నామని పోలీసులు తెలిపారు. దీనిపై కేసు నమోదు చేశామని శనివారం కాట్రేనికోన ఎస్ఐ టి.శ్రీనివాస్ తెలిపారు.

విద్యుత్ తీగలపై పాదులు తొలగించాలి

ప్రజాశక్తి-మండపేట

పట్టణంలోని ఎమ్ఎల్ఎ క్యాంపు కార్యాలయం ఎదురుగా ఉన్న వీధిలోని విద్యుత్ స్తంభానికి పాదులు నిండుగా అల్లుకున్నాయి. విద్యుత్ వైర్లకు పాదుల తీగలకు తాకితే వాటి ద్వారా విద్యుత్ ప్రవాహం రావచ్చని పలువురు చెబుతున్నారు. అలుముకున్న పాదుల తీగలు తొలగించాలని పలువురు కోరుతున్నారు. ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని వారు కోరుతున్నారు.

విద్యుత్ స్తంభంపై పాదులు

<u>జనరల్ నోటీసు</u>

మహారాజశ్రీ అనపర్తి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఐ.ఎ.నెం. 640/2022 ఇన్ ఓ.ఎస్.నెం. 251/2022

బిట్వీన్:
నల్లమిల్లి వెంకట రామారెడ్డి, తండ్రి: తాతారెడ్డి, 47 సం॥లు, హిందూ, వ్యవసాయం మరియు వ్యాపారం, డో.నెం. 2-29, మెయిన్‌రోడ్, వి.సావారం, రాయవరం మండలం, అనపర్తి డి.ఎం.సి. ***...వాది /పిటీషనరు***

అండ్

1) పంపన రాము, తండ్రి: రామయ్య, 49 సం॥లు, వ్యాపారం, డో.నెం. 1-103, రామాలయం వీధి ఎదురుగా, కాకివారిపేట, వి.సావారం, రాయవరం మండలం, అనపర్తి డి.ఎం.సి.
2) పంపన సాయిరామ్ అనే సాయిబాబా, తండ్రి: రాము, 33 సం॥లు, వ్యాపారం, డో.నెం. 1-103, రామాలయం వీధి ఎదురుగా, కాకివారిపేట, వి.సావారం, రాయవరం మండలం, అనపర్తి డి.ఎం.సి.
3) పంపన సూరిబాబు, తండ్రి: రాము, 30 సం॥లు, వ్యాపారం, డో.నెం. 1-103, రామాలయం వీధి ఎదురుగా, కాకివారిపేట, వి.సావారం, రాయవరం మండలం, అనపర్తి డి.ఎం.సి.
4) పంపన శివకుమార్, తండ్రి: రాము, 26 సం॥లు, వ్యాపారం, డో.నెం. 1-103, రామాలయం వీధి ఎదురుగా, కాకివారిపేట, వి.సావారం, రాయవరం మండలం, అనపర్తి డి.ఎం.సి.

...ప్రతివాద్లు /రెస్పాండెంట్సు

<u>Notice Under Section 53 of Transfar of Property Act</u>

1 నుండి 4 ప్రతివాద్లు లేటు కాకి నాగమణి అనే పంపన నాగమణి గారతో కలిసి ది.16-05-2018న దస్తావేజు నెం. 2988/2018 ప్రకారం ఎస్.ఆర్.ఓ. రామచంద్రపురంలో, 4వ ప్రతివాది పేరున రిజిష్టరు పార్టీషన్ దస్తావేజును సృష్టించినారు. కేవలం సదరు పార్టీషన్ దస్తావేజు లేటు కాకి నాగమణి అనే పంపన నాగమణి గారి తాలూకా క్రెడిటార్‌ని మోసం చేసే ఉద్దేశ్యంతో సృష్టించినారు. కావున సదరు పార్టీషన్ దస్తావేజును రద్దు చేయించమని మరియు సదరు క్రెడిటార్‌ను బైండ్ కావని డిక్లేర చేయమని సదరు దావాను వాది దాఖలు చేయడమైనది. కాబట్టి సదరు లేటు కాకి నాగమణి అనే పంపన నాగమణి గారి యొక్క ఋణ దాతలు ఎవరైనా ఉన్నచో **ది.19-01-2023న ఉదయం గం॥ 10:30 ని॥లు శ్రీ కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, లేదా మీ అడ్వకేట్ గారి ద్వారా గాని శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై మీ సంజాయిషీని తెలియజేయవలెను.**

<u>SCHEDULE:</u> East Godavari District, Rayavaram Mandal, Ramachandrapuram Sub Registry, Vedurapaka Sivaru Savaram Gram Panchayat Area, Vedurapaka Sivaru Savaram Village in 1st Block, under Assessment No. 186, bearing D.No. 1-207/1, a RCC Building With Rakes Shed in 1st Floor, an extent of 104-5 Sq. Yards of site is bounded by: ***<u>East:</u>*** 28-06 feet Joint Way. ***<u>West:</u>*** 28-06 feet Site belongs to Dommeti Yedukondalu. ***<u>North:</u>*** 33-00 feet Joint Way width of 6-00 feet. ***<u>South:</u>*** 33-00 feet Site belongs to Dommeti Nagabhusanam.

In The above stated boundaries an extent of 104-5 Sq. Yards = 87-78 Sq. Meters of vacant site and a RCC building in ground floor and rakes shed in 1st floor, doors, door way, roof, electrical service, water ways, and all other easement rights there on.

<u>వాయిదా తేదీ: 19-01-2023</u>

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులను అనుసరించి)
అనపర్తి,
12-01-2023.
టి.వి.నారాయణ రెడ్డి, పిటీషనరు / వాది తరుపు అడ్వకేట్, అనపర్తి. సెల్: 98494 84239

<u>వేలం ప్రకటన</u>

మహారాజశ్రీ పెద్దాపురం 2వ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ వారి కోర్టులో
ఇ.పి.నెం. 16/2020
<u>ఓ.ఎస్.నెం. 86/2019</u>

బిట్వీన్:
వుండవిల్లి వీరాంజనేయ చౌదరి ***...డిక్రీ హోల్డర్***
మరియు
గుల్లింకల సూర్యకాంతం వగైరాలు ***...జె.డి.ఆర్స్***

ఇందుమూలముగా పై కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం యావన్మందికి తెలియజేయునది ఏమనగా పై నంబరు గ్రంధములో పై జె.డి.ఆర్స్. డిక్రీ బాకీ చెల్లించనందున డిక్రీ బాకీ వసూలు నిమిత్తం పై కోర్టు వారిచే ఈ క్రింది షెడ్యూలులో చూపబడిన ఆస్తి శ్రీ కోర్టు వారిచే **ది.31-01-2023వ తేదీనాడు ఉదయం 10:30 ని॥ల నుండి పై కోర్టు వారిచే వేలం వేయబడును.** కావలసిన వారు వచ్చి వేలంలో పాల్గొన వచ్చును.

<u>షెడ్యూలు:</u> కాకినాడ జిల్లా, గండేపల్లి మండలం, జగ్గంపేట సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో చేరిన, యర్రంపాలెం గ్రామంలోని సర్వే నెం.286/2 లోని 0-98 సెంట్ల భూమికి హద్దులు:
తూర్పు: శివుడు అబ్బాయి గారి పొలం.
దక్షిణం: యర్రా వీర్రాజు గారి పొలం.
పడమర: గారపాటి సుబ్బారావు గారి పొలం.
ఉత్తరం: శివుడు అబ్బాయి గారి పొలం.

సదరు హద్దుల మధ్య గల 0.98 సెంట్ల భూమికి దారి మార్గములు, నీటి వనరులు సమస్త ఈజుమెంట్ హక్కులతో సహా.

డి.హెచ్.ఆర్ విలువ : రూ.3,92,000-00

షేక్ వల్లి బాబు,
అడ్వకేటు, డోర్ నెం.3-11-70/ఎ,
అంబేద్కర్ భవన్ ఎదురుగా,
మున్సిపల్ సెంటర్, పెద్దాపురం.
సెల్: 9948012322, 9494001975

<u>దావా నోటీసు</u>

మహారాజశ్రీ తూర్పుగోదావరి జిల్లా, ఆలమూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు నందు
<u>O.S. No. 20/2022</u>

<u>Between:</u>
గణ్ణం సూర్యకుమారి, W/o. రామకృష్ణ, హిందు, వయస్సు 38 సం॥లు, గృహిణి, R/o. Door No. 14-105, దుర్గమ్మ గుడి వీధి, ఏడిద కొత్తూరు గ్రామం, మండపేట మండలం, తూర్పుగోదావరి జిల్లా, ఆలమూరు J.C.J.C. ***-పిటీషనర్/వాది***

మరియు

చిగిలిపల్లి పైడినాయుడు, S/o. పోతు నాయుడు, హిందు, వయస్సు 58 సం॥లు, R/o. Door No. 5-9-29, తర్వాణి పేట, మండపేట, మండపేట మండలం, తూర్పుగోదావరి జిల్లా, ఆలమూరు J.C.J.C. ***-రెస్పాండెంట్/ప్రతివాది***

పై దావా నందు ప్రతివాది అయిన మీ నుండి తనకు రావలసిన ప్రాంసరీ నోటు బాకీ మింజువలె అసలు, వడ్డీ మరియు ఖర్చులతో సహా మీ నుండి ఇప్పించమని పై శ్రీ కోర్టు వారిని కోరుచూ వాది పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో గాని శ్రీ కోర్టు వారు దావా నోటీసులు ఎన్నిమార్లు మీకు పంపించినప్పటికీ మీరు ఉద్దేశ్యపూర్వకముగా తీసుకొనక కాలయాపన చేయుచుండుటచే శ్రీ కోర్టు వారు ప్రతివాది అయిన మీకు ఈ ప్రకటన ద్వారా సదరు పై దావా వాయిదా తెలియజేయమని ఆర్డరు వేసియున్నారు. కావున పై దావా నందు ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తం ది. 24-01-2023వ తేదీకి పై శ్రీకోర్టు వారి నందు వాయిదా వున్నది అని ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది. కావున మీరు సదరు వాయిదా రోజు అయిన **ది. 24-01-2023వ తేదీన ఉదయం 10.30 గం॥ని॥లకు** మీరు స్వయంగా గాని లేదా మీ అడ్వకేట్ గారి ద్వారా గాని పై శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై మీకు ఏమైనా అభ్యంతరములు, ఆక్షేపణలు ఉన్న యెడల శ్రీ కోర్టు వారికి తెలియజేసుకొనవలసినదిగా తెలియజేయడమైనది. లేకున్నచో మీ పరోక్షమున శ్రీకోర్టు వారు తీర్మానించతురని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ననుసరించి)
రాజమహేంద్రవరం
ది.14-01-2023
శ్రీ మేడపాటి రవి షణ్ముఖరెడ్డి
అడ్వకేట్, అనపర్తి
శ్రీ యరమాటి వీర్రాజు చౌదరి
అడ్వకేట్, ఆలమూరు